18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 21 జనవరి 2025 పేజీలు : 11

## ఐదు కోట్ల 41 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కేంద్ర ప్రభుత్వ అమృత పథకం కింద ప్రభుత్వ నిధులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు సబితా రెడ్డి




2 లో

# సమాజంలో చదువు లేకపోతే వినాశనమే

- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
- ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 20): ప్రస్తుత సమాజంలో సరైన చదువు లేక అనేక రంగాలలో వెనకబడిపోతున్నారని, చదువు లేకపోతే వినాశనం తప్పదని, చదవుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాదించి అందరిలో తమదైన గుర్తింపును తెచ్చుకోవడం సాధ్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలసి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోందరాంరెడ్డి ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ముందుగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మదన్‌మోహన్ రెడ్డితో పాటు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య వ్యాప్తి చెందితే సమాజంలో ఆలోచనా శక్తి పెరిగి సుభిక్షంగా మారుతుందన్నారు. ప్రతి నిత్యం మీడియాలో సమాజంలో జరుగుతున్న ఎన్నో అరాచకాలు వెలుగుచూస్తున్నాయని, వీటన్నింటికి కారణం తప్పుచేసేవారికి విద్య లేక పోవడంతో సరైన అవగాహన లేక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. గ్రంథాలయాలు విద్యా బాండాగారాలని, ప్రతి గ్రామంలో గ్రంథాలయాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. తన నియోజకవర్గంలో చదువు , వైద్యానికి ప్రాధాన్యత నిస్తూ 80 శాతం నిధులను వాటికే వెచ్చిస్తానని తెలిపారు. మిగతా 2లో

# నేటి నుంచి గ్రామ సభలు

- నాలుగు రోజుల పాటు కొనసాగింపు
- సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయడమే ఎజెండా
- సభల నిర్వహణకు విస్తృత ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం
- 26 నుంచి మరో నాలుగు పథకాలు అమలులోకి...



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి) : గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మిగతా 2లో

# చీకట్లో 40 కుటుంబాలు.. ఆదుకునే వారెవరు ?

- చిమ్మచీకటిలో మౌలిక వసతుల కోసం నిలబడ్డ బాధితులు
- చీర్యాల డబుల్ బెడ్రూం కాలనీ వాసుల ఆవేదన



**కీసర, మేజర్ న్యూస్ (జనవరి 20):** కీసర మండలం చీర్యాల గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో సోమవారం విద్యుత్తు అధికారులు అక్రమ కనెక్షన్ల పేరుతో విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో సుమారు 40 కుటుంబాలు చిమ్మ చీకట్లో జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అక్రమ కనెక్షన్ల ఆరోపణలు:**
విద్యుత్తు అధికారులు అక్రమ కనెక్షన్ల పేరుతో విద్యుత్తు కట్ చేశారని పేర్కొంటూ, కాలనీ వాసులు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారు. "ఇది అక్రమ కనెక్షన్ కాదని చెప్పినా, అధికారులు వినిపించుకోలేదు. మిగతా 3లో

# గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 20) :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పథకాలపై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. మిగతా 3లో

# రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి..

- నేటి నుండి మూడు రోజులపాటు గ్రామ సభలు ఉంటాయి
- గ్రామ సభల్లో రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి
- రేషన్ కార్డు దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాలి
- చివరిరోజు అజీజ్ నగర్, నాగిరెడ్డి గూడ, బాకారం, చిన్న షాపూర్ తదితర గ్రామాల్లో సర్వే నిర్వహించిన రెవెన్యూ, వ్యవసాయ అధికారుల బృందం
- అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం.... తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్.







మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా రైతు భరోసా పథకాన్ని అమలుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదు రోజులుగా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండలంలోని 28 రెవెన్యూ గ్రామాల్లో రైతులకు రైతు భరోసా అందించేందుకు సాగుకు అనువైన భూములను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారుల క్షేత్ర స్థాయి బృందం సర్వే సోమవారంతో ముగిసింది ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ . పరిశీలనలో వ్యవసాయయోగ్యమైన భూములతో పాటు సర్వే నెంబర్ల వారీగా గతంలో రైతుబంధు పొంది లేఔట్లుగా మారిన భూములను, ఫామ్ ప్లాట్స్ భూములను, రోడ్లు, నేషనల్ హైవే కొరకు భూమి సేకరించిన వివిధ రకాల సాగుకు అనువుగాని భూములను, వాణిజ్యపరంగా వినియోగిస్తున్న భూములను గుర్తించి నమోదు చేశామని తెలిపారు సర్వే నిర్వహించిన గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కూర్చొని రైతులతో మాట్లాడి స్థానికంగా ఉన్న రెవెన్యూ సమస్యల విషయంలో కూడా చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు నేటి నుండి జరిగే గ్రామసభల్లో రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వారి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని రైతులు ఎవరు రైతు భరోసా రాదని ఆందోళన చెందొద్దని ఆయన తెలిపారు ఈ గ్రామ సభల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకుంటే లిస్టులో వారి పేరు లేనివారు ఎవరైనా ఉంటే గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల దరఖాస్తు అనేది ఇది నిరంతర ప్రక్రియ ఇప్పుడైనా తర్వాత అయినా దరఖాస్తు చేసుకోవచ్చు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారిణి శ్రీమతి అనురాధ పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు మండల సర్వేయర్ అనంత జలజ, గిర్దావర్లు రోజా,సుజీత్ రెడ్డి,ఏఈవోలు కుమార్ మరియు సునీల్ తో పాటు రెవెన్యూ సిబ్బంది భాస్కర్,బాలకృష్ణ, ఎల్లయ్య, చిరంజీవి,స్థానిక గ్రామ వీఆర్ఏలు,సర్వే చైన్ మెన్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామ సభలు

**మొదటిపేజీ తరువాయి...** రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, సీఈఓ కృష్ణ రెడ్డి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు, వ్యవసాయ శాఖ అధి కారులు, సివిల్ సప్లై, ఎంపిడిఒలు, వ్యవసాయ అధికారులు, ఎంపీ వోలు, మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహిం చిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహిం చాలని అన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమ స్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగు తుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని, ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి, గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించేటప్పుడు కుటుంబ యజమాని నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చుని, రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని ఆన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కే. శ్యామ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 20): న్యూ బృందావన్ కాలనీలో బి ఆర్ఎస్ పార్టీ కే. శ్యామ్ ఆరోగ్యం బాగాలేదని తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి పరంమర్శించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ న్యూ బృందావన్ కాలనీ లో నివసిస్తున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కే. శ్యామ్ ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతున విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పలువురు కార్యకర్తలు నాయకులతో కలిసి శ్యామ్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఫిజియోథెరపీ డాక్టర్ కు ట్రీట్మెంట్ బాగా చేయండి అని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జటావత్ శ్రీనివాస్ నాయక్, ఇంద్రవత రవి నాయక, మోహ న నాయ క కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య బీరప్ప, టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిఆర్ కె నాయుడు, డివిజన్ ప్రెసిడెంట్ బి రాజేష్, పవన్ శ్రీరామ్ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కోట్ల 41 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 20):కేంద్ర ప్రభుత్వ అమృత స్కీమ్నుండి వచ్చే కేంద్ర ప్రభుత్వం నిధులు దేశ ప్రజలంతా వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ దాని గురించి తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5 కోట్ల 41 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు సోమవారం 8వ,23వ,24వ,25వ, 27వ,28వ,36వ, 37వ,44వ పలు డివిజన్లో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు స్థానిక కార్పొరేటర్లు తో కలిసి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి నా వంతు సహకారం మీర్పేట్ కార్పొరేషన్ ప్రజలకు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బూతు అధ్యక్షుడు గాలిపటం ఎగరేస్తూ చనిపోయిన వారి కుటుంబాన్ని అనంతరం ఆయన పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన తప్ప ఎలాంటి అభివృద్ధి చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా పాలన అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు డి ఈ వెంకన్న, ఏ ఈ శ్రీనివాసు, సిబ్బంది భారతీయ జనతా పార్టీ మీర్పేట్ బిజెపి నూతన అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ముఖేష్ ముత్రాజ్, మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కీసర హరినాథరెడ్డి, కీసర జమున కృష్ణారెడ్డి ,తీగల మాధవి, సాయినాథరెడ్డి, ఏ. భీమ్రాజ్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మోడాల బాలకృష్ణ, జ్యోతి, కిషోర్, గౌరీ శంకర్, విజయలక్ష్మి రాజు, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ కోడూరు సోమేశ్వర్ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, 28వ డివిజన్ కాలనీ ప్రెసిడెంట్ ,కాలనివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో చదువు లేకపోతే వినాశనమే



**మొదటిపేజీ తరువాయి...** చదువు ఉండి సంస్కారం లేకపోయినా ఆ జీవితం వ్యర్ధమని, చదువు సంస్కారం రెండు కలసినప్పుడే గొప్ప వ్యక్తులుగా కీర్తింపబడుతారని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలైజేషన్ చేయడం మంచి పరిణామమని ఇందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. షాద్‌నగర్ గ్రంథాలయానికి రు.5 లక్షలు తనవంతుగా కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. చారిత్రక అంశాలు కలిగిన పోరాట వీరులు, సాంతంత్ర్య సమర యోదులు, ఉద్యమకారుల చరిత్ర కలిగిన పుస్తకాలు అందుబాటులో ఉంటే వాటిని చదివిన వారు మంచి కార్యక్రమాలకు ప్రేరేపితులు అయ్యే అవకాశం ఉందన్నారు. సమాజంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మహానుభావుల విగ్రహాలు పెడుతున్నామే గాని వారి ఆశయాలు నెరవేర్చలేకపోతున్నామని అన్నారు. సమాజంలో జీవనం విదానం ద్వసమమయ్యిందని దీనిని పూర్తిగా మార్చే అవసరం ఉందన్నారు. 90 శాతం మంది ప్రజలు అప్పుల్లో కూరుకుపోయి తాము ఏం చేస్తున్నామో తమకే తెలియని విదంగా మారారని విచారం వ్యక్తం చేశారు. ఆర్భాటాలకు, ఆడంబరాలకు పోయి ఆర్థికంగా నష్టపోయి ఆ కుటుంభం బాధపడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎల్గుంటి మదుసుదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, రఘునాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బాల్‌రాజ్ గౌడ్, గ్ర ంతాలయ అబివృద్ధి కమిటీ వైస్ చైర్మెన్‌లు నక్క బాలరాజ్, వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీను, సంయుక్త కార్యదర్శులు కుమ్మరి చంద్రశేఖర్, సింగపాగ అనిల్ కుమార్, సభ్యులు ఫయాజ్, కతత్తి చంంద్రశేఖర్, కాట్న రాజేష్, శివరాములు యాదవ్, కృష్ణారెడ్డి, రాజుగౌడ్, రవి, శ్రీకాంత్ గౌడ్, అనిల్ కుమార్, జెఏసి నాయకులు కరుణాకర్, టిజి శ్రీనివాస్, జనార్దన్, శ్రీశైలం పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# చీకట్లో 40 కుటుంబాలు.. ఆదుకునే వారెవరు ?



మొదటిపేజీ తరువాయి... మాకు ఎలాంటి సమాచారమూ ఇవ్వకుండానే విద్యుత్తు నిలిపివేశారు," అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**మౌలిక వసతుల కోసం వేదన:**
ఇళ్ల కేటాయింపు జరిగినప్పటి నుంచి విద్యుత్తు, నీటి సరఫరా, రహదారుల వంటి మౌలిక వసతుల లోపం వల్ల కాలనీవాసుల జీవనం దుర్భరంగా మారింది. "చీకట్లో పాములు, తేళ్ల బెడదతో భయంతో బతుకుతున్నాం. మా పిల్లల చదువుకు తీవ్ర ఆటంకం. వృద్ధుల ఆరోగ్యం కూడా ప్రమాద ంలో పడుతోంది," అని వారు వాపోతున్నారు.

**తక్షణ చర్యల కోసం ప్రజల డిమాండ్:** "ప్రభుత్వం మాకు ఇళ్లను కేటాయించినప్పటికీ, మౌలిక వసతుల కల్పన విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోంది," అని వాసులు పేర్కొన్నారు. వెంటనే విద్యుత్తు పునరుద్ధరించి, మౌలిక సదుపాయాలు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



చీకట్లో ఆందోళన చేస్తున్న డబులు బెడ్రూం లబ్ధి దారులు

**విపక్షాల విమర్శలు:** ఈ ఘటనపై విపక్షాలు స్పందిస్తూ, "ప్రభుత్వం పేదల ఇళ్ల కలను వాస్తవంగా సాకారం చేయలేకపోతోంది. ప్రచారానికే పరిమితం అయిన ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రజల జీవితాలు చీకట్లోనే ఉంటున్నాయి," అంటూ విమర్శించారు. 40 కుటుంబాలు చీకట్లో జీవిస్తున్న ఈ పరిస్థితి తక్షణమే పరిష్కరించి, కాలనీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# నేటి నుండి 24 వరకు ప్రజా పాలన గ్రామసభలు

- ఉదయం 10 నుండి సాయంత్రం మూడు గంటల వరకు 33 గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో విశ్వప్రసాద్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 20): తాండూరు మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన గ్రామసభలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక అధికారి నియమించినట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుదారు లబ్ధిదారులను ఎన్నుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు ప్రత్యేక అధికారి ఆ గ్రామంలో ఉంటారని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే ఈ ఇద్దరి అధికారులకు అడిగి తెలుసుకోవాలని పేర్కొన్నారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 20): అప్పుల బాధ భరించలేక వ్యక్తి సంఘటన దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బేగరి యాదయ్య వయస్సు (32 ) తనకున్న అర ఎకరా పొలంలో సర్వేనెంబర్ 290లో కొడంగల్ బ్యాంకులో కొంత అప్పు తీసుకొని మూడు బోర్లు వేశారు బోర్ వేసిన అనంతరం నీళ్లు రాకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తన భార్యతో తరచుగా బాధపడుతూ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో తన పొలం ఉన్న చెట్టు దగ్గరికి వెళ్లి చింత చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయా డు సోమవారం అదే గ్రామానికి చెందిన ఎరుపుమళ్ళ రాములు మృతుని భార్యకు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీనితో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...**

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, టెంట్లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మెడికల్ టీం అందుబాటులో ఉండాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై నాలుగు పథకాలకు నాలుగు రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించా లని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఎక్కువ గ్రామా పంచాయతీలు ఉన్నచోట ఉదయం 9.30 నుండి 12 30 వరకు, మద్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సమస్యాత్మక సమస్యలకు సామరస్యంగా, సానుకూలంగా సమాధానం ఇవ్వాలని, ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎస్ఓ మోహన్ బాబు, పిడి హోసింగ్ కృష్ణ, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ అధికారి, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు,మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజా వాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా,ప్రతినిధి మేజర్ న్యూస్(జనవరి 20):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 60 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, వినతులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా ప్రాధాన్యతనిస్తూ, ప్రజా సేవలో జవాబుదారీతనం కాపాడాలని అధికారులకు స్పష్టం చేశారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 20): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి రూపొందించిన 2025 నూతన క్యాలెండర్‌ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ నాయకులు పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ 25వ డివిజన్ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్ అశోషియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, 25వ డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



శ్రీశైలం పాదయాత్ర వెళుతున్న స్వాములకు సహాయం అందిస్తున్న వెంకటేష్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20):
ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల నుండి వంశి కార్తీక్, చెన్నయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న శివ స్వాముల బృందానికి తన వంతు సహాయాన్ని కుటుంబ సమేతంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చంద్రశేఖర్ స్వామి, నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువల నిర్మాణానికి స్థల పరిశీలన

- మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



మురికి కాలువల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆధ్వర్యంలో ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజహిద్ పూర్ గ్రామంలో మురికి కాలువలు నిర్మించేందుకు పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమారి స్వామి, స్థానిక నాయకులు చంద్రభూపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కొడంగల్, జనవరి 20 (మేజర్ న్యూస్):
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల కేంద్రంలో సోమవారం కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్, జావీద్, వెంకటయ్య, రమేశ్, నర్సిములుగౌడ్, యం.రాజు, జహీర్, రాములు, నర్సిములు, నిసార్, చంద్రు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు విలువైన వార్తా ప్రచురణలతో

# చైతన్యపరుస్తున్న సూర్య దినపత్రిక

## – సూర్యదినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో గండిపేట్ మండల నాయకులు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేఎంసీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాపురం టింకురెడ్డి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న 17 వ వార్డు కౌన్సిలర్ కే.ఉషారాణి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీజేఎంసీ కార్పొరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : ప్రజల కోసం నిరంతరం పని చేస్తూ ప్రజలకు విలువైన సమాచారాన్ని అందిస్తూ చైతన్యపరచడంలో సూర్య తెలుగు దినపత్రిక చూపుతున్న చొరవ మరువలేనిదని పలువురు వక్తలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గండిపేట్ మండల పరిధిలోని సూర్య తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను పలువురు ప్రముఖులు విష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. సూర్య దినపత్రిక ప్రముఖ ప్రఖ్యాత దినపత్రికలతో పోటీ పడుతూ వార్తలను ప్రచురించడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా చేసుకొని వాటిని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చేరవేయడంలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ మేరకు స్థానిక సూర్య పత్రిక జర్నలిస్టు అంకం గోపాల్ చూపుతున్న చొరవను వారు అభినందించారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వారిలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాపురం టింకురెడ్డి, ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, బీజేఎంసీ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్, నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణిలు ఉన్నారు.

# పుస్తకానికి ప్రపంచంలోనే ప్రత్యేక ప్రాధాన్యత

## గ్రంథాలయాలు చరిత్ర సృష్టించగలుగుతాయి : ఎమ్మెల్సీ ప్రొఫేసర్ కోదండరామిరెడ్డి




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 20): ప్రపంచంలోనే పుస్తకానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, పుస్తకాల ద్వారా విప్లవాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎమ్మెల్సీ ప్రొఫేసర్ కోదండరామిరెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన గ్రేడ్ వన్ గ్రంథాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చరిత్రను సృష్టించగల, మార్గగల సత్తా గ్రంథాలయాలకు ఉందన్నారు. ఎక్కడ ఎలాంటి పుస్తకం లభించక పోయినా గ్రంథాలయాలలో మనకు అవసరమైన విద్యా విజ్ఞాన బాండాగారం ఉంటుందన్నారు. గ్రంథాలయాల్లో చదువుకుని ఎందరో ఉన్నత శిఖరాలు అదిరోహించారని తెలిపారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం గురుతరమైన బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గ్రంథాలయాలను ఏర్పాటు చేసే విధంగా ముందుకు పోవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసే విధంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### సేవా దృక్పథంతో బాధ్యతగా పనిచేయాలి – ఎమ్మెల్యే

గ్రేడ్ వన్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు సేవా దృక్పథాన్ని అలవర్చుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పదవులు పొందినంత మాత్రాన గుర్తింపు రాదని ఆ పదవికి తగ్గట్టు పనిచేసినప్పుడే వారిని సమాజం గుర్తిస్తుందన్నారు. సగటు మనిషి జీవితాన్ని మంచి గమనం వైపు మలుచుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెద్ద పెద్ద విద్యా సంస్థలు, యూనివర్సిటీలు గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయంటే మానవ సమాజంలో వాటి పాత్ర ఎంత మేర ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అంతటి మహత్తరమైన గ్రంథాలయాలను పాలించే అవకాశం వచ్చినప్పుడు పదవులను ప్రామాణికంగా బావించకుండా సేవ చేయాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు, ఉద్యోగస్తులకు పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. షాద్‌నగర గ్రంథాలయానికి పాతికేళ్ల క్రితం కంప్యూటర్ బహూకరించినట్లు గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా షాద్‌నగర్ గ్రేడ్‌వన్ గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసుధన్ రెడ్డి హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నరు. గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేలలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎల్గంటి మదుసుదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, రఘునాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, బాల్‌రాజ్ గౌడ్, గ్ర ంథాలయ అభివృద్ది కమిటీ వైస్ చైర్మెన్‌లు నక్క బాలరాజ్, వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీను, సంయుక్త కార్యదర్శులు కుమ్మరి చంద్రశేఖర్, సింగపాగ అనిల్ కుమార్, సభ్యులు ఫయాజ్, కత్తి చంంద్రశేఖర్, కాట్న రాజేష్, శివరాములు యాదవ్, కృష్ణారెడ్డి, రాజుగౌడ్, రవి, శ్రీకాంత్ గౌడ్, అనిల్ కుమార్, జెపిసి నాయకులు కరుణాకర్, టిజి శ్రీనివాస్, జనార్ధన్, శ్రీశైలం పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 2వ తేది బ్యాడ్మింటన్ టోర్నమెంట్



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 20): మణికొండ బాల్ బాడ్మింటన్ తరపున మనికొండ మున్సిపల్‌లోని అల్కాపురిలో జయశంకర్ పార్కులోని ఫిబ్రవరి 2వ తేదిన ఉదయం నుండి రాత్రి వరకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మణికొండ బాల్ బ్యాట్మింటన్ ముఖ్య సలహదారులు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈదే విషయమై సోమవారం మణికొండ మున్సిపల్‌లోని కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ని మణికొండ మున్సిపల్ కౌన్సిలర్, బాల్ బ్యాడ్మింటన్ చీఫ్ పాట్రాన్ ఆలస్యం నవీన్‌కుమార్ ఆద్వర్యంలో కలిసి ఆడడానికి ఎక్కువ జట్టులు పాల్గొన్నారు యడల అవసర నిమిత్తం ఎం.జి పార్కును వాడుకోవడానికి అనుమతులు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులు బి. హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపికకు నేటి నుండి గ్రామ సభలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 20): తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపికకు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శైలజా తెలిపారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంగళవారం నుండి గురువారం వరకు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు , రైతు భరోసా, రేషన్‌కార్డుల కోసం లబ్దిదారులను ఎంపిక చేసి వారి పథకాలను అందజేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.మంగళవారం గోల్లూరు,అమీర్‌పేట్,దుబ్బాచర్ల, కల్వకోల్ హబీబుల్లగూడ,ఘట్టుపల్లి,దిల్‌వార్‌గూడ,ఆకాన్‌పల్లి,డబీల్గ వాడ, గంగారం,బుధవారం మహేశ్వరం, నందుపల్లి, మాణిక్యమ్మగూడ, మొహబ్బత్ నగర్,కొత్వల్ చెరువుతండా, నాగారం,పడమటి తండా, కొళ్ళపడకల్, నాగిరెడ్డిపల్లి, మన్సాన్‌పల్లి, గురువారం ఎన్‌డి తండా, పెండ్యాల, పోరండ్ల,తుమ్మలూర్, రామ చంద్రగూడ, ఉప్పగడ్డతండా, సిరిగిరిపురం,సుభాన్‌పూర్,తూప్రాకుర్ద్, పెద్దమ్మతండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపివో రవీందర్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు


ఎంపీడీవో బాలశంకర్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 20) : మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుండి ఈ నెల 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల కొరకు గ్రామ సభలను నిర్వహించి గ్రామ సభల్లో అందరి ఆమోదం మేరకు లబ్ది దారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో బాలశంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు లింగంపల్లి గ్రామంలో గ్రామ సభ ఉంటుందని, రేపు ఆరుట్ల, బోడకొండ, చిత్తాపూర్, దాద్‌పల్లి, ఖాగజ్‌ఘట్, కొర్రవాని తండా, రంగాపూర్ గ్రామాల్లో, 23న ఆగపల్లి, అంబోత్ తండా, చీదేడ్, చెన్నారెడ్డి గూడ, మంచాల, పిసి తండా, సత్తి తండా, తాళ్లపల్లి గూడ, ఎల్లమ్మ తండా గ్రామాలలో, 24న అస్మత్‌పూర్, బండలేమూర్, జాపాల్, లోయపల్లి, నోముల, తిప్పాయిగూడ గ్రామాలలో గ్రామ సభలు ఉంటాయని ఎంపీడీవో తెలిపారు. ఈ గ్రామ సభలలో మండల అధికారులు పాల్గొని ప్రజల సమక్షంలో లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు, గ్రామ సభలు జరిగే తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సభలకు హాజరై లబ్దిదారుల ఎంపికకు సహకరించాలని కోరారు. గ్రామసభలు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల, రైతుభరోసా లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా ఉంటుందని ఆయన తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్‌గా పేండం లక్ష్మీ నారాయణ ప్రమాణ స్వీకారం

● ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఎస్. హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ పలువురు ● ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం



ముఖ్య అతిథుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ

షామీర్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 20): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం భక్తుల సమక్షంలో వైభవంగా జరిగింది.చైర్మన్‌గా పేండం లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించగా, ధర్మకర్తలుగా ఎల్లెంకి భారతి, వలందాస్ మురళి గౌడ్, భీమిడి నీలం సంజీవరెడ్డి, నానిగల్ల హరిగోపాల్, గుడిసేనిహరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్ ప్రమాణం చేశారు. ఎక్స్ అఫిషియో మెంబర్ కందాల రామాచార్యులు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్ గారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్రుద్దీన్, టీపీసీసీ కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, పీసరి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్ పాల్గొని ఆలయ నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



**ఇతర అతిథులు:**
గరిసెల సురేందర్ ముదిరాజ్, తటాకం అభిలాష్, జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, గోమారం రమణ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పచ్చిమడ్ల నర్సింగ్ రావు, రోండా మల్లారెడ్డి, గువ్వ రవి ముదిరాజ్, పానుగంటి మహేష్, తోటకూర రాహుల్ యాదవ్, పీసారి సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచులు దేవరశెట్టి రాజు, గడ్డం రమేశ్, పన్నాల వీరా రెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగేశ్ గౌడ్, భరత్ రెడ్డి, నరేశ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, మహేశ్ గౌడ్, అభిలాష్ రెడ్డి, బస్వా రెడ్డి, నరాయణ రెడ్డి, సాయి కుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దేవస్థానం అభివృద్ధికి హామీలు:**
ప్రమాణ స్వీకార సమయంలో నూతన కమిటీ సభ్యులు దేవస్థానం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్య అతిథులు దేవాలయం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు.

**భక్తుల ఆనందం:**
కార్యక్రమం విజయవంతంగా ముగియగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై నూతన కమిటీకి తమ మద్దతు ప్రకటించారు.



## శంకర కంటి వైద్య శిబిరంని సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 20): ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని కరణ్ కోట్ గ్రామపంచాయతీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో నిరుపేదలైన మహిళలు, పురుషులు పిల్లలు పెద్దలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. శంకరం కంటి ఆసుపత్రి నిరుపేదలకు వరంగా హైదరాబాదులో ఉందని ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నిర్వహించి నిరుపేదలకు కంటి వైద్యం చేయిస్తున్న లొంగనర్సిము లు అభినందించారు వైద్య శిబిరానికి కావలసిన సదుపాయాలను డాక్టర్లకు కావలసిన వౌలిక వసతులను కల్పించడంలో లొంక నర్సింలు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వఓ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో నాలుగుటిని ఈనెల 26 తో పూర్తి చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులను గ్రామ సభల ద్వారా ఎన్నుకొని వారికి కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న సమస్యలను



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

విడతలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కరణ్ కోట్ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణానికి కావలసిన నిధులను సమకూర్చి త్వరలోనే మంజూరు చేసేందుకు కృషి చేస్తానని గ్రామ పెద్దలకు పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య పాత్ర పోషించాలని గుర్తు చేశారు. ఇందిరమ్మ కమిటీ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లంక నర్సింలు తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప, కాంగ్రెస్ పార్టీ కరన్ కోట్ గ్రామ సీనియర్ నాయకులు శరన్ బసప్ప, మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మార్కెట్ కమిటీ చెర్మన్ బల్ రెడ్డి,తాండూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ మే శ్రీనివాస్, జగదీశ్, హర్షవర్ధన్ రెడ్డి సురేందర్ రెడ్డి, హరిశ్వవర్ రెడ్డి, ఇస్మాయిల్, రామప్ప, రాంచేంద్రారెడ్డి రాసున్నం మలరెడ్డి, బసప్ప గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



శిబిరంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 20): గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి ఈ నెల 26 న జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వోంచేందుకు అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. పోలీసులు గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లు, స్టేజ్, సీటింగ్, పి.ఎ. సిస్టమ్, త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సందేశ పుస్తకాన్ని సమయానికి సిద్ధం చేయాలని తెలిపారు. గ్రౌండ్ లో ఎమర్జెన్సీ సేవల కోసం మెడికల్ టీమ్ ఏర్పాటు చేసి నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సేవలందించిన ఉద్యోగులను గుర్తించి ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రోటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసీపీ రాములు, ఏవో రామోహన్, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

## ఎన్నికల ముందు గొప్పలు.. హామీలు మరిచిన నేతలు...

● పెంచను పెంపు-ఊసెత్తని సర్కార్
● ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికి అందేలా చూడాలి ● బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్



పూడుర్ మేజర్ న్యూస్ (జనవరి 20): ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పారదర్శకత ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చాలా మంది నిరుపేదలకు ఇల్లు లేవు, కనీసం స్థలాలు కూడా లేవని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి వారిని గుర్తించి పరిగణలోకి తీసుకోవాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా 6 గ్యారెంటీలతో గారడి చేస్తుందని మండిపడ్డారు రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందన్నారు. రేవంత్ సర్కారు అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఆరు గ్యారంటీల కొరకు ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రోజుకో కొత్త రకం భూ సమస్యలతో రైతన్నలు సతమతమవు తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పెద్దల కనుసన్నాలలో అధికార యంత్రాంగం పనిచేస్తుందని మండిపడ్డారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో పుట్టగతులు ఉండవని అన్నారు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలందరికీ అందేలా చూడాలని అధికారులను కోరారు.

# సర్పంచ్‌గిరి అంతా ఈజీ కాదు పుష్పా..!

- స్థానికంలో పార్టీలు కాదు ప్రజలు పనితీరు, సమర్ధత ఉన్నోళ్లకే పట్టం గడతారంటున్న విశ్లేషకులు
- అసెంబ్లీ, పార్లమెంట్ఎన్నికలు ముగిసి లోకల్‌బాడీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూపుల్లో ఆశావాహులు
- కులగ ణన, బిసి రిజర్వేషన్ల కసరత్తు పూర్తితో నేడో.. రేపో స్థానిక నోటిఫికేషన్ అంటూ ఊహాగానాలు
- మాడ్గుల మండలంలో పూర్వపు **33** జిపిలతో పాటు కొర్రతాండ నూతన జి.పితో కలిపి మొత్తంగా **48వేల939** జనాభా **302** వార్డులు
- ఎన్నికలు సమీపిస్తున్నవేళ తాయిళాలతో ఓటర్లను మచ్చికచేసుకునే పనిలో బిజి బిజీగా ఆశావాహులు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 20):గ్రామంలో భార్యభర్తల తగవు మొదలు వీధిలో లైటు వెలగకున్నా, ఇంటికి నల్లానీరు రాకున్నా, ఊర్లో ఎవరికి ఆపదవచ్చినా అన్నింటికి ముందుండాల్సిన గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌గా గెలువడం ఈ రోజుల్లో అంతా ఈజీ కాదని, పనితీరు, అన్నింటికి తట్టుకోగల సత్తా, సమర్ధత ఉన్నోళ్ళకే ప్రజలు పట్టం గడతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిసి స్థానిక ఎన్నికలే తరువాయిగా మిగిలాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్‌లుగా బరిలో నిలిచి ఎలాగైనా సర్పంచ్ సాబ్ అనిపించుకోవాలని ఆశావాహులైన యువతరం, కొందరు గతంలో పనిచేసినవారు సైతం ఉవ్విళ్ళూరుతుండగా సర్పంచ్ గిరి అంతా ఈజీగా కాదని, గతంలో సర్పంచ్‌లుగా పనిచేసినవారిలో సొంత నిధులతో పాటు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా సకాలంలో బిల్లులు అందక కొందరు ఆత్మహత్యలకు పాల్పడితే పొగడ్తలకు అలవాటై పదవిని వదులుకోలేక, కొనసాగలేక లక్షల రూపాయలు అప్పులపాలైనవారు ఉన్నారని, సర్పంచ్ పదవిలో కొనసాగేవారు అవసరమైతే కుటుంబాన్ని, సొంత ఆస్తులను సైతం త్యజించాల్సివచ్చినా వెనుకడుగు వేయకుండ ఉండే ధైర్యం కావాలని, వెర్రి పుష్పాల్లాగా సర్పంచ్‌గా గెలువాలని సంకలుగుద్దుకోవద్దని విశ్లేషకులు సూచిస్తున్నారు. కాగా మాడ్గుల మండలంలోని పూర్వపు 33 గ్రామపంచాయతిలతో పాటు నూతనంగా ఏర్పాటుకాబడ్డ కొర్రతాండ గ్రామపంచాయతితో కలిసి మొత్తంగా 302 వార్డులు ఉండగా మండల జనాభా 48వేల 939 ఉంది. మాడ్గుల మండలంలో 2019 జనవరి 25న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో 33 జి.ఇపిలకు 6 స్థానాలు జనరల్ కేటరిగికి రిజర్వ్ కాగా 7 స్థానాలు జనరల్ మహిళ, బిసి జనరల్ 02 స్థానాలు, బిసి మహిళ 03 స్థానాలు, ఎస్సీ జనరల్ 03 స్థానాలు, ఎస్సీ మహిళ 03 స్థానాలు, ఎస్టీ జనరల్ 04 స్థానాలు, ఎస్టీ మహిళకు 5 స్థానాలు రిజర్వ్ కాబడ్డాయి. మండలవ్యాప్తంగా 33 గ్రామపంచాయతిలలో గుడితాండ, పల్లెతాండ, పల్గుతాండ, కాశగూడెం గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా మిగతా 29 జి.పిలలో గిరిజన జనాభా కలిగిన 8 గ్రామపంచాయతిలు ఉండగా ఆయా గిరిజన ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యారు. అదేవిధంగా మండలంలోని మిగతా 21 జి.పిలలో ఆయా కేటగిరిలకు చెందినవారు సర్పంచ్‌లుగా ఎన్నికై 2024 ఫిబ్రవరితో అనేక ఆటుపోట్ల మధ్య 5యేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్నారు. కాగా ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికల నోటిఫీకేషన్ వెలువడనున్నట్లు, ఇప్పటికే ఎన్నికల నిర్వాహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు ఎన్నికల సంఘం సిద్ధం చేసినట్లు వెలువడతున్న ప్రచారాల నేపథ్యంలో మాడ్గుల మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో సర్పంచ్‌లుగా బరిలో నిలువాలనుకుంటున్నవారు ప్రధానంగా యువకులు స్థానికులను మచ్చికచేసుకొని ఆకర్షించేందుకు రక రకాల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా వుండగా గ్రామపంచాయతి ఎన్నికల నోటిఫీకేషన్ వెలువడితే గ్రామాలలో పనిలేక సోమరిలుగా తిరుగుతున్నవారితో పాటు మధ్యం, బిర్యానీ కొరకు హై హై నాయకా అంటు పూట గడుపుకునేవారికి చేతినిండా పనిదొరుకుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఈనెల 21,22న గ్రామసభలు –ఆర్డీవో చంద్రకళ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ః ప్రభుత్వ పథకాల కోసం లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ఈనెల 21,22న గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో చంద్రకళ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజాపాలనలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం లబ్దిదారులను ఎంపికి చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్న్లు తెలిపారు. గ్రామస్థులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రెండు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఎంపీడీవో హిమబిందు, తహసీల్దార్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కి ఘన సన్మానం

★ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 20): భారతీయ జనతా పార్టీ లోక్సభ సభ్యులు ఈటల రాజేందర్ స్వగృహానికి సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు గౌరీ శంకర్, ఇంద్రావత్ రవి నాయక్, నాయకులు కొత్త రాజేష్ రెడ్డి, ఇంద్రజి, శేఖర్ రెడ్డి, బాలకృష్ణ, కె వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమికి భూమి ఇస్తేనే గ్రీన్ ఫీల్డ్‌కు సహకరిస్తాం

### రెవెన్యూ అధికారులు సమావేశంలో రైతులు వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 20): గ్రీన్ పీల్డ్ భూములు ఇచ్చేదని రైతులు తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి ఫోర్త్ సిటీని కలుపుతూ నిర్మించడానికి తలపెట్టిన 330 పీట్ల గ్రీన్ ఫీల్డ్ రహదారికి భూసేకరణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సోమవారం మండలంలోని రాచులూరు, బేగంపేట్,గాజుల బురుజు తండ గ్రామాల 150 రైతులతో తహసీల్దార్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డి.వి రాజు పాల్గొన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు హైతుబద్ధమైన పరిహారం ఇవ్వడానికి సిద్దంగా ఉందని పేర్కొన్నారు. మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో డిప్యూడీ తహసీల్దార్ తారక్, ఆర్ ఐ యాదగిరి, సిబ్బంది, 150 రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- నేటి నుండి వార్డు సభలు
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 20):అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో నేటి నుండి వార్డు సభలు రెండు రోజులపాటు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితా వివరాలు అధికారులు పరిశీలించడంతోపాటు, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజా పాలనలో ఇదివరకే రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న, జాబితాలో అర్హులైన వారి పేరు రానీయెడల మరల దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు, కౌన్సిల్ సభ్యులు అందరూ సహకరించి వార్డు సభలను జయప్రదం చేయాలని కమిషనర్ కోరారు.

## రాములుపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

### ఉపాద్యాయ సంఘాల నల్ల బ్యాడ్జీలతో నిరసన




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 20) : తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాములపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం ఆరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్‌జిఎచ్‌ఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, టిటిఏ రాష్ట్ర అద్యక్షులు హరి కిషన్, బిటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఎన్ యాదగిరి, టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు ఎండీ అజ్మత్‌ఖాన్ పీఆర్‌టీయూ మండల గౌరవ అద్యక్షులు జావెద్, ప్రొపెసర్ పద్మషా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థి తల్లిదండ్రులతో ఏమాత్రం సంబంధ లేకుండా సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు రాములుపై భౌతిక దాడి జరపడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. దాడి చేసిన నిందితులపైత ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా ఉపాద్యక్షులు శ్రీకాంత్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ గౌడ్, ఉపాధ్యాయులు సుమలత, రామానుజమ్మ, వెంకట్ నర్సయ్య, మోతీలాల్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అర్హుల్లా గుర్తింపు కోసమే గ్రామ సభలు

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 20): సంక్షేమ పథకాల గుర్తింపు కోసమే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. నేటి నుండి 23 వరకు లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళకు వచ్చిన లిస్టులలో పేర్లు లేకున్నా మరొకసారి గ్రామ సభలో దరఖాస్తు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఢిల్లీ పర్యటంలో ఉన్న కేఎల్ఆర్ నియోజకవర్గ అధికారులు పార్టీ నేతలతో చర్చించారు. అర్హులకు అన్యాయం జరగకుండా అనర్హులను ఏరువేసేలా కాంగ్రెస్సేన అధికారులకు సహకరించాలని కోరారు. మహేశ్వరం కందుకూరు తుక్కుగూడ జలపల్లి బడంగ్పేట్ మీర్పేట్ ఆర్కే పురం సరూర్నగర్ మండల డివిజన్ల కాంగ్రెస్ నాయకులు నేటి నుండి జరిగే గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు చేసి అధికార యంత్రాంగానికి అందుబాటులో ఉండాలని సూచించారు. సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్ లో అనేక పారిశ్రామిక ఒప్పందాలు చేసుకొని దావోస్ చేరుకున్నారని కేఎల్ఆర్ తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడుల సదస్సు ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరగనుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫోర్త్ సిటి స్కిల్ యూనివర్సిటీలో పెట్టుబడులు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు.

# జై భీమ్ యూత్ సేవా సంఘం ప్రారంభోత్సవం

## 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



షామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 20)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడు చింతల పల్లి మండలంలోనికేశ్వపుర్ గ్రామంలో జై భీమ్ యూత్ సేవా సంఘం పేరుతో రిజిస్ట్రేషన్ జరిపి, తొలి వార్షికోత్సవం మరియు 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై భీమ్ సంఘం సంయుక్త కార్యదర్శి బుడిగే ఇస్తారి, కేశ్వపుర్ గ్రామ మాజి సర్పంచ్ ఉడుత వెంకటేశం, రైతు కమిటీ చైర్మన్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాపకుడు బుట్టెమ్ మాధవ రెడ్డి, బిల్ల విజయ్ కుమార్, పల్లపు రాంబాబు హాజరయ్యారు.జై భీమ్ యూత్ సేవా సంఘం ప్రతినిధులుగా అధ్యక్షుడు బుడిగే రఘు, ఉపాధ్యక్షుడు బుడిగే ముత్యాలు, జనరల్ సెక్రటరీ బుడిగే యాదగిరి, కోశాధికారి బుడిగే పరశురాం, కార్య నిర్వాహక సభ్యులు దాసరి నగేష్, దాసరి కుమార్, ఇతర సభ్యులు బుడిగే ఈశ్వర్, బుడిగే శంకర్, మాల్యల ప్రవీణ్, బుడిగే యాదయ్య, పట్టా యాదగిరి, బుడిగే బానుచందర్, బుడిగే భూపాల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శివాజీ, గాంధీ విగ్రహాలకు జ్ఞానమాల సమర్పించి, డప్పుల సావతు ర్యాలీ ద్వారా గ్రామం మొత్తం తిరగడం జరిగింది. అనంతరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీలను అందరికీ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది హాజరయ్యారు. పొన్నాల గ్రామం నుండి 20 మంది, మేడిపల్లి గ్రామం నుండి 10 మంది, హాలియా బాదు నుండి పుష్పాలత గారు హాజరయ్యారు.గత సంవత్సరం సేవా సంఘం చేసిన సేవలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చ జరిగింది. జై భీమ్ స్ఫూర్తిని గ్రామాల్లో విస్తరించాలనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కొడంగల్ మున్సిపల్‌లో రూ.437 కోట్లతో అభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, జనవరి 20 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.437 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలక మండలి సమావేశాన్ని నిర్వహించారు. పాలక మండలి పదవీ కాలం ఈ నెల 26 వరకు ఉందని తెలిపారు. మున్సిపల్‌లో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబో యే పనులపై సభ్యులతో చర్చించారు. కొడంగల్ అంబేద్కర్ చౌరస్తా విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు తదితర అభివృద్ధి పనులకు రూ.337 కోట్లు, పాత కొడంగల్ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ.45 కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి రూ.3 కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.52 కోట్లకు అనుమతి వచ్చిందని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కొడంగల్ మున్సిపల్‌ను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు రూ.437 కోట్లు మంజూర్ చేయడం హర్షనీయం అన్నారు. అభివృద్ధి పనులకు ప్రతీ ఒక్కరూ సహకరిస్తూ ముందుకు తీసుకెళ్లాల న్నారు. మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతోనే మున్సిపల్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరాంనాయక్, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుంది

- ఆర్థిక భారం ఉన్న అభివృద్ధి కే ప్రాధాన్యత
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



చెక్కుల పంపిణీలొ మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 20)ః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ నికి, అభివృద్ధి కి పెద్ద పిఠా వేస్తుంది అని, ఆర్థిక భారం ఉన్న అన్నీ పథకాలను అమలు చేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు తాండూరు పట్టణ సమీపంలో ని హైదరాబా ద్ రోడ్ మార్గంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోమవారం నాడు కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతుందని అన్నారు. తాండూరు పట్టణానికి చెందిన 110మంది లబ్ధిదారులకు మంజూరైనా ఒక్క కోటి పది లక్షల12వేల 720రూపాయల విలువైన చెక్ లను అందజేశారు. ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు అబ్దుల్ రాహుఫ్, కౌన్సిలర్స్ ప్రభాకర్ గౌడ్, రాజక్, రవి, వెంకన్న గౌడ్, తో పాటు వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ భరోసా

- యాలాలలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




యాలాల్ మేజర్ న్యూస్ (జనవరి 20)ః మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 85 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.85,09,860 విలువ గల కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే అన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు,ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి,యాలాల సహకర సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండలం అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,గురురాజ్ జోషి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేందర్ అధికారులు ప్రజా ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 23 -24 లలో సివిల్ సర్వీసెస్

# క్రీడలకు అభ్యర్థుల ఎంపికలు

- ఆసక్తి గల అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలి
- జిల్లా క్రీడల శాఖ అధికారి జి.వి. గోపాల్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 20)ః రాష్ట్ర సివిల్ సర్వీసెస్ క్రీడాకారుల ఎంపిక కోసం జనవరి 23, 24 తేదీల్లో జిమ్ఖానా గ్రౌండ్స్, ఎల్.బి. స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి.వి. గోపాల్ రావు తెలిపారు. సోమవారం. ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన చేస్తూ, ఇందులో అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బెస్ట్ ఫిజిక్, ఖో-ఖో, యోగా వంటి క్రీడల్లో ఎంపికలు జరగనున్నాయన్నారు. ఆసక్తి గల మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు జనవరి 21వ తేదీ లోపు జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా తెలంగాణ ఐటీ కారిడార్ హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి జన్మదినం వేడుకలు

- సెంట్ థెరిస్సా బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం ఏర్పాటు



రక్త దాన శిభిరం ప్రారంభించిన అమర్నాథ్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 20) : ఒకరి రక్త దానం మరెందరికో ప్రాణ దానంగా నిలుస్తుందని తెలంగాణ ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల నెక్స్ట్ జెన్ నీలద్రీ హాస్టల్‌లో తన జన్మదినం సందర్భంగా సోమవారం హైదరాబాద్ సెంట్ థెరిస్సా బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం నిర్వహించారు. రక్త దా న శిభిరాన్ని ప్రారంభించిన సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రక్త దానం పట్ల అపోహలు వీడాలని, యువకులు రక్త దానం చేయాలని కోరారు. అసోసియే షన్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామని, సామాజిక కార్యక్రమాలలో మేము సహితం అంటూ ముందుకు సాగుతున్నామని గుర్త చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు, హాస్టల్స్ విద్యార్థులు, సామాజకి కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



రక్త దాన శిభిరంలో అమర్నాథ్ రెడ్డి.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ



పూడుర్ మేజర్ న్యూస్ (జనవరి 20)ః సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ తెలిపారు ఈనెల 25-28 సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ,మహాసభలను విజయవంతం చెయ్యాల ని కోరారు సోమవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిడుతున్న అక్కడ, అ ప్రజల పక్షాన నికరంగా పోరాడి, ప్రజకోసం పాటుపడుతుందన్నారు సిపిఎం రాష్ట్ర నాలుగ వ మహాసభ సందర్భం గా మొదటి రోజు జనవరి 25 నిర్వహించే బహిరంగా సభను ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యాదయ్య, రాములు తిరుమలయ్య,అంజి,శివ శంకర్ గోపాల్, చిన్నప్ప, రామచంద్రి, రవి అడివయ్యా,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శారీరక దారుఢ్యం పెరుగుతుంది

● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః
వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో గెలుపొందిన రెండు జిల్లాల పోలీస్ క్రీడాకారులకు ఛార్మినార్ జోన్ లోని ఈ రెండు జిల్లాలకు ఇంటర్ జోన్ క్రీడపోటీలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కె .నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025 ఆన్యువల్ స్పోర్ట్స్ – గేమ్స్ మీట్ లో జోన్ నుండి కోకో, కబడ్డీ, వాలీబాల్,టాగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్, బాస్కెట్ బాల్‌లలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడలు, ఆటలలో రాణిస్తున్న పోలీసులు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తితో నిలవాలని, గేమ్స్ – స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్‌తో పాటు వాళ్లలోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీ గారు తెలిపారు. ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను జిల్లా ఎస్పీ గారు గారు అభినందనలు తెలిపి నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి ఉంటుందని.ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఇన్స్పెక్టర్ లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, సంగారెడ్డి జిల్లా పోలీస్ క్రీడకారులు,జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగ మంటలతో జనం భయం భయం

● ఇష్ట రాజ్యాంగ ప్లాస్టిక్ గోదాముల తీరు ● పత్తాలేని అనుమతులు, కానరాని అధికారులు ● ప్లాస్టిక్ గోదాములపై అధికారులు చర్యలు తీసుకోరా: స్థానికులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 20):జల్ పల్లి మున్సిపాలిటీ , శ్రీరామ కాలనీ, ఇంద్ర సొసైటీలో ప్లాస్టిక్ గోదాముల యాజమాన్యం ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. తమ ప్లాస్టిక్ గోదాముల మధ్య ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు మంటలు పెట్టి భారీ పొగలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ ఇంద్ర సొసైటీలో పెద్ద పెద్ద పరిశ్రమలతో పాటు ప్లాస్టిక్ గోదాములకు నిలయంగా మారింది. అయితే ఆ పరిశ్రమలతో పాటు, కొన్ని ప్లాస్టిక్ గోదాములలో మిగిలిన వేస్టేజ్ వ్యర్థాలను కాల్చడం, ఆ మంటలతో చెలగాటం ఆడటం ప్లాస్టిక్ గోదాముల యాజమాన్యానికి కొత్త కాదంటున్నారు ఈ మంటలను చూసిన స్థానికులు. అయితే ఇదివరకు ప్లాస్టిక్ గోదాముల నుంచి తీసిన వ్యర్థాలను రాత్రి సమయంలో నిప్పులు పెట్టేవారు. కానీ ఇప్పుడు పగలు కూడా మంటలు పెట్టడంతో స్థానికులు చుట్టూ ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఓ పక్క మంటలు, పక్కనే ప్లాస్టిక్ గోదాములు, మరో పక్క కరెంట్ ట్రాన్స్ఫార్మర్, చుట్టూ గృహ నివాసాలు ఉన్న ప్లాస్టిక్ గోదాముల యాజమాన్యం ఇవేవీ పట్టించుకోరని అంటున్నారు ప్రజలు. కానీ కొంచమైనా తేడా జరిగి చుట్టూ ఉన్న గోదాములకు నిప్పు అంటుకుందంటే పెద్ద ప్రమాదమే సంభవించి ఆస్తి, ప్రాణ నష్టం కూడా జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు.భారీ ఎత్తున మంటలు పొగలు వచ్చిన అటు అధికారులకు, ఫైర్ స్టేషన్, పోలీసు అధికారులకు తెలియచేయరు. ఎందుకంటే అధికారులు వస్తే పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఉండవంటున్నారు. అధికారులు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరిశ్రమలకు, ప్లాస్టిక్ గోదాములకు నియమ నిబంధనలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ప్రజలు.

## బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్న సూర్య దినపత్రిక

● సూర్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 20)ః నేటి దినపత్రిక సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తుందని తెలిపారు. సూర్య సంచలన కథనాలను ప్రచురించడంలో సూర్య పత్రిక ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మండల ప్రతినిధి ప్రకాష్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ,యాలాల సహకార చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్,జిల్లా కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ అధ్యక్షులు భీమయ్య, దేవనూరు ఖాసిం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## టిఎస్ యూటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ప్రజాప్రతినిధులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 20):
టిఎస్‌యూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం కడ్తాల్ మండలశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కడ్తాల్ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు సి. జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి మాజీ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గైరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ సత్యనారాయణ, టీఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రొల్ల రాఘవేందర్ తదితరులు హాజరై క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు శంకర్ నాయక్, మల్లయ్య, విజయ్ కుమార్ ,సత్యనారాయణ ,భీముడు,కౌసల్య ,భాగ్యలక్ష్మి,పాండు,రాజు,రవి,కృష్ణ, శోభారాణి ,బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలో అధికార సభ్యులెలా..

● మూడు నెలలముందు తీసుకున్న పేర్లు ఎక్కడ
● ఎస్సీ, బీసీ,ఎస్టీ సభ్యులను పరిగణలోకి తీసుకోవాలి
● మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 20): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల ఎంపికకు నియమించిన ఇందిరమ్మ కమిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ సభ్యులే నియమించడం ఏమటని గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ ప్రశ్నించారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ప్రభుత్వం గత మూడు నెలల కిందట గ్రామం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ సభ్యులను గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించి కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. నేటి ఉన్న గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్దిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వం తెలపడంతో అధికార పార్టీ సభ్యులు కమిటీలో ఉంటే నిజమైన లబ్దిదారులకు పథకాలు అందని ద్రాక్షగానే మిలుగుతాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా తమ పార్టీ వారినే కమిటీలో ఉండడం మరమార్థం ఏమిటని ప్రభాకర్ అడిగారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే పోరాటానికి సిద్దమని ఆయన హెచ్చరించారు.

## నాణ్యమైన సీఎంఆర్ రైసును అందజేయాలి

● జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః నాణ్యమైన సీఎంఆర్ రైసును అందజేయాలని జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పౌరసరఫరాల కార్యాలయంలో సోమవారం ధాన్యం డెలివరీపై అంశం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు బియ్యాని అందజేయాలన్నారు. జనవరి 25 లోపు 2221 టన్నుల సన్న బియ్యముతో పాటుగా 2023-24 సంవత్సరం రబీకి సంబంధించిన 5499.279 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కూడా అందజేయాల ని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, ఏసిఎస్ఓ ఆర్తి నాయక్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ అవకాశాలు

● అర్హులు దరఖాస్తు చేసుకోండి ● బీసీ సంక్షేమ శాఖ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 20)ః
రాష్ట్రంలోని 12 టీజీబీసీ స్టడీ సర్కిళ్లలో ఫిబ్రవరి 15 నుండి ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఉచిత కోచింగ్ ప్రారంభం కానుందని బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 20 నుండి ఫిబ్రవరి 9 వరకు www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.5 లక్షలు లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు లోపు ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఎంపిక రిజర్వేషన్ నియమాలు, ఇంటర్మీడియట్ – డిగ్రీ పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా జరుగుతుందని తెలిపారు.సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాల కోసం 040-24071178 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆమె వివరించారు.

## శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరి వెళ్లిన శివ స్వాములు



శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న శివ స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20)ః కుల్కచర్ల మల్లికార్జున సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం కుల్కచర్ల నుండి శ్రీశైలం వరకు సైదుపల్లి వంశీ కార్తీక్ గురుస్వామి, చెన్నయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శివ స్వాములు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పాదయాత్రగా వెళ్లిన స్వాములకు భక్తులు పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఐలగారి కృష్ణయ్య, ముకుంద, గోపాల్, రాజు తదితరులు ఉన్నారు.

## నారపల్లి కట్ట మైసమ్మ గుడి కమీటి నూతన అధ్యక్షుడిగా అబ్బవతిని నర్సింహా ఏకగ్రీవ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న కట్ట మైసమ్మ గుడి కమిటీ నూతన అధ్యక్షుడు అబ్బవతిని నర్సింహా.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 20) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి కట్ట మైసమ్మ గుడి కమటీ నూతన అధ్యక్షుడిగా అబ్బవతిని నర్సింహాను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామ పెద్దల ఆధ్వర్య ంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు అబ్బవతి ని నర్సింహాను అధ్యక్షుడిగా ఎనుకోగా ఉపాధ్యక్షు డిగా సుద్దపల్లి నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ లక్ష్మన్ నాయక్, కోశాధికారిగా మందడి నరేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మీసాల సురేష్, ఆర్గనైజర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి, గుండారపు శ్రీకాంత్, సుద్దపల్లి నర్సింహాలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా సలహాదారులుగా కౌన్సిలర్లు, గ్రామ పెద్దలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎనినకైన అబ్బవతిని నర్సింహా మాట్లాడుతూ కట్ట మైసమ్మ గుడి పున నిర్మాణం కోసం నూనత కమిటీ నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం

● ఆర్డీవో వాసుచంద్ర



సర్వే తీరును పరిశీలిస్తున్న ఆర్డీవో వాసుచంద్ర

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20)ః
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ఆర్డివో వాసుచంద్ర పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వే తీరును తహసిల్దార్ మురలీధర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. రేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. క్షేత్రస్థాయిలో తప్పిదాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, స్థానిక నాయకులు చంద్రభూపాల్ రావు, షర్ఫుద్దీన్, భాస్కర్, ఉప్పరి చెన్నయ్య, మంగలి రమేష్, దుంశ బాలరాజ్, ఉప్పరి అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల సహకారంతో విజయంతంగా 5 ఏళ్లు పూర్తి

● వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః వికారాబాద్ మున్సిపల్ పాలకవర్గం విజయవంతంగా మరో 6 రోజుల్లో 5 ఏళ్లు పూర్తి చేసుకోవడం జరుగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 11 అంశాలతో కూడిన ఏజెండాను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. తాజాగా వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కొత్తగా రూ.60 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌కి సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటి శిలాఫలకాలను ఈ నెల 24న స్పీకర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల ఎస్‌డిఎఫ్ నిధులు కూడా త్వరలోనే మంజూరు కానున్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు బావిలో పడి యువకుడు మృతి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః
మోమిన్ పేట జనవరి 20 మేజర్ న్యూస్‌ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మోమిన్ పేట మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామ సమిపంలో 128 సర్వే నెంబర్ గల మోమిన్ పేట గ్రామానికి చెందిన గజ్జల శ్రీశైలం గౌడ్ పొలం ఉన్నందున అతని కుమారుడు గజ్జల శివ శంకర్ గౌడ్ (28) ఆదివారం పొలం దగ్గరికి వెళ్లి వస్తానని ఇంట్లో వారికి చెప్పి వెళ్లిపోయాడు అదే రోజు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఇంట్లో వారికి అనుమానం వచ్చి మృతుని తండ్రి గజ్జల శ్రీశైలం గౌడ్ సోమవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కుటుంబ సభ్యులతో కలిసి వారి పొలం దగ్గర ఉన్న బావి దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ చెప్పులు కనబడటంతో బావిలో జారి పడిపోయినట్లు ఆనవాళ్లు ఉండడంతో బావిలో వెతకగా అతని శవం బావిలో లభించడం జరిగిందన్నారు. మృతదేహాన్ని పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై మృతుని తండ్రి శ్రీశైలం గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరవింద్ తెలిపారు.

## ప్రథమ సంస్థ అద్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః దోమ మండల పరిధిలో ని ఐనాపూర్ గ్రామంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల వారి ఆలోచన విధానాల మేరకు అందుబాటులో ఉన్న సామాగ్రి సహాయంతో వివిధ రకాల క్రియేటివిటీ కనబరిచినారు. తంబు ఆర్ట్, హ్యాండ్ ఆర్ట్, లీవ్స్ ప్రింటింగ్, వెజిటేబుల్ ఆర్ట్ . మొదలగు ఆలోచనలతో వారికి తెలియకుండానే ఒక రూపాన్ని తీసుకొచ్చారు. వారిలోని సృజనాత్మకతను మేళా రూపంలో ప్రజెంటేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలు చేస్తున్నటువంటి ఈ యొక్క కృత్యానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం సపోర్టుగా నిలిచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1 తరగతి నుండి 8 తరగతి గల విద్యార్థినీ విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగిందిఅని మండల కో ఆర్డినేటర్ పి.మురళీకృష్ణ పేర్కొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా...

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

● మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 20)ః పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా కల్పిస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించారు. చికిత్స చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజీలయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, విఠల్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ విద్యార్థుల విహార యాత్ర



విజ్ఞాన విహార యాత్రలో నవీన ఆదర్శ విద్యార్థులు

కొడంగల్, జనవరి 20 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు వెళ్లారు. విహార యాత్రలో భాగంగా హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, జలవిహార్, వరంగ్‌లోని వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళీ, రామన్న ఆలయాలు, సమ్మక్క, సారక్క, జంపన్న వాగు, యాదాద్రి ఆలయం తదితర పర్యాటక ప్రదేశాలను విద్యార్థులకు చూయించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ తెలిపారు. విద్యార్థులను విహార యాత్రకు తీసుకెళ్లడంతో వారి సమగ్ర అభివృద్ధికి దోహదప డతుందని తెలిపారు. విద్యార్థులకు విజ్ఞానం పెరగడంతో పాటు విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలు గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, పాఠశాల వ్యవస్థాపకులు లక్ష్మీ వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికకే మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 20) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో 81 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అసురాధ రాం రెడ్డి లతో కలసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టేస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కౌన్సిలర్ లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, పుల్ల గుర్రం కీర్తన విజయానంద రెడ్డి, రేవెల్ల హరిత యాదగిరి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, మేతరి అనురాధ దర్శన్, కాకుమాను సునీల్, నారని కవిత శేఖర్ గౌడ్, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, కుంట ఉదయ శ్రీ గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, సంగీత మోహన్ గుప్తా, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, సామ బీం రెడ్డి, వెంకట్ రావు, కొంతం వెంకట్ రెడ్డి, రాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి 2వేల డప్పులతో తరలి రావాలి
- మాదిగ జేఏసీ నియోజకవర్గ ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, అద్యక్షులు కంబాలపల్లి భాస్కర్
- మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పిలుపు

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 20) : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల 'లక్ష డప్పులు, వెయ్యి గొంతుల ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, అద్యక్షులు కంబాలపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని దండేట్కర్ శర్వంజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గం నుండి 2వేల డప్పులతో హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. న్యాయబద్దంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల మద్దతు, కుల సంఘాల మద్దతు కూడా ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని మాదిగ మేధావులు, కవులు, రచయితలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు



పల్లాటి యాదయ్య, నాయకులు ఆకారం కృష్ణ, ఏర్పుల మల్లేష్, చివిరాల పాండు, ఏర్పుల శ్రీను, సడివెల యాదగిరి, జీడిముడ్ల చిరంజీవి, పల్లాటి శ్రీనివాస్, ఎర్ర అరుణ్ కుమార్, బొట్టు రమేష్, యాదయ్య, ఏర్పుల కృష్ణ పాల్గొన్నారు.

# ఈనెల 28న సీపీఐ నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ఃఈనెల 28న సీపీఐ నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి తెలిపారు. సోమవారం చేవెళ్లలో మండల కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈనెల 28న చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో సీపీఐ నియోజకవర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేటి సాంబశివరావు హాజరవుతున్నారని, పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఎంఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఏఐటీసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు సుభాన్‌రెడ్డి, అంజయ్య, కృష్ణ, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు డా॥ రాజాగారి ఆపాత మధురం (రెండవ సంపుటి) పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: డా॥ రాజాగారి ఆపాత మధురం రెండవ సంపుటిని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియం 8వ అంతస్తు, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, హైదరాబాద్‌లో 21వ తేదీ మంగళవారం ఉదయం 9.31ని॥లకు డా॥ గురవారెడ్డి సభాధ్యక్షతన శాంతాబయోటిక్ వ్యవస్థాపకులు డా॥ వరప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. జె. మధుసూదన శర్మ కృతి స్వీకర్త, విశిష్ట అతిథులు ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి, ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్, ఆత్మీయ అతిథి డా॥ మృణాళిని ప్రముఖ రచయిత్రి, జొన్నలగడ్డ శ్రేష్ఠ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానంతో కార్యక్రమం జరగనుంది.

# కొడుకు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన తల్లిదండ్రులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ఃకుమారుని పుట్టినరోజు సందర్భంగా పార్టీలు, పబ్బులు లాంటివి చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కుమారుడి పుట్టినరోజు వేడుకలను తల్లిదండ్రులు ఘనంగా జరిపారు. డాక్టర్ నరేష్‌కుమార్, లావణ్య దంపతులు కుమారుడు ఇషాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండలం గుండాల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో కలిసి కుమారుడు ఇషాన్‌తో కేక్‌కట్ చేయించారు. తన కుమారుడు ఇషాన్ పుట్టినరోజు విద్యార్థులతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్స్, కేక్ పంచి పెట్టారు. నరేష్‌కుమార్ దంపతులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# లబ్ధిదారుల ఎంపికకు నేటి నుండి వార్డు సభలు ఏర్పాటు

మహేశ్వరం,మేజర్‌న్యూస్( జనవరి 20): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డుల జారీ అమలులో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటిలో నేటి నుండి 21.01.2025 మంగళవారం నుండి 23.01.2025 గురువారం వరకు వార్డు సభలు నిర్వహించి అర్హులైన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు లబ్దిదారులను రైతు ఆత్మీయు బరోసా లబ్దిదారులు ఎంపిక చేయడం జరుగుతుందని సోమవారం మున్సిపల్ కార్యలయంలో కమీషనర్ వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వార్డు 1,2,3,4,5 రావిర్యాలకు సంభందించి వార్డులలో 21.01.2025 మంగళవారము, వార్డు నెంబర్ 6,7,8,9,10 ఇమాంగూడ, మంఖాల్, బసగూడ తుక్కుగూడ కు సంభందించిన వార్డులలో 22.01.2015 బుధవారం, సర్దార్ నగర్, తుక్కుగూడ , విలీన గ్రామపంచాయితీ హర్ష గూడ వార్డు నెంబర్ 11,12,13,14,15 వార్డులో 23.01.2025 గురువారం సంభందిత వార్డులలో వార్డు సభ నిర్వహించబడుతుందని అన్నారు. వార్డు సభలలో లబ్ది దారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు అధికారులు వార్డు సూపర్ వైటింగ్ అధికారులు వార్డు కౌన్సిలర్స్ పాల్గొంటారు. ఈకార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధే ప్రధాన ఎజెండా

## – 16 వ వార్డు కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 16 వ వార్డు అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 16 వ వార్డులోని భాగ్యనగర్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఐదు సంవత్సరాల పాటు పని చేయడం జరిగిందన్నారు. రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, యువ నాయకులు టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పకడ్బందీగా రేషన్ కార్డుల సర్వే

## – కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శర త్‌చంద్ర వెల్లడించారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా మున్సిపల్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను నిర్వహించడంజరుగుతుందని అన్నారు. ఈ మేరకు మున్సిపల్‌సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, సూపర్ వైజర్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైలావరపు భవానికి సౌత్ ఇండియా ఉమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కు చెందిన సామాజిక కార్యకర్త మైలవరపు భవాని సేవలను శారదా ఎడ్యుకేషనల్ వారు సౌత్ ఇండియా ఉమెన్ ఇన్‌స్పిరేషన్ అవార్డును బిర్లా ప్లానిటోరియంలో అందజేశారు. ఈ సందర్భంగా మైలవరపు భవాని మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ శక్తి సామర్థ్యాలను సమాజంలో చూపించాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారు : పీ.కార్తీక్ రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్‌రెడ్డి అన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బీజేఎంసీ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఇంఛ్ఛా కార్తీక్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్తీక్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ కాంగ్రెస్ పాలకులు విఫలం చెందారని అన్నారు. ప్రజలు తిరిగి బీఆర్‌ఎస్ పాలనను కావాలని కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి పడకేసిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల వ్యతిరేకత ప్రారంభమైందని, త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాని రవికుమార్, గంగపాక మహేందర్, బాబురావు, శ్వేత, స్వరూప, భాగ్యలక్ష్మి, జ్యోతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నల్లవ డివిజన్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, బీజేఎంసీ ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లి అంబేడ్కర్ యూత్ ఎన్నికల్లో అధ్యక్షులుగా పి.రాకేష్ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : వట్టినాగులపల్లి అంబేడ్కర్ యూత్ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. యూత్ అధ్యక్షులు పి.రాకేష్, ఉపాధ్యక్షులు ఏ.విజయ్, కోశాధికారి ఎస్.విల్సన్, సంయుక్త కోశాధికారి ఎస్.అరుణ్ కుమార్, కార్యదర్శి ఎన్.గణేష్, సంయుక్త కార్యదర్శి ఎన్.చేతన్, స్పోర్ట్స్ కార్యదర్శి డి.దేవకుమార్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ యూత్ ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుందని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వర పరిష్కారానికి కృషి చేయాలని వివరించారు. ఈ మేరకు సహకరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మానసిక ఒత్తిడిని తగ్గించేది చాక్లెట్

### రచయిత యండమూరి వీరేంద్రనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా చాక్లెట్లను తయారు చేయడం అభినందనీయమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లోని దసపల్ల హోటల్ లో హెటాఫీ డైమండ్ క్యాండి నీ ఆయన ప్రముఖ వైద్యురాలు పద్మశ్రీ మంజుల అనగాని తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో ఆరోగ్యాలను పాడుచేసే, చెడగొట్టే ఆహార పదార్థాలు తయారవుతున్నాయని అలాంటివి కాకుండా ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఇష్టంగా తినే చాక్లెట్లను ఆరోగ్యాలను పాడు చేసే విధంగా కాకుండా మెరుగుపరిచే విధంగా తయారు చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. హెటాఫీ క్యాండీ అధినేత ఎస్. స్రూ ఎజన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు ప్రపంచ స్థాయి చాక్లెట్ లను దేశం మొత్తం అందించేందుకు ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. కాన్ఫెక్షనరీ రంగంలో స్వదేశీ ఉత్పాదనగా ఇప్పటికే హెటాఫీ క్యాండీ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ క్యాండీ పై క్లినికల్ ట్రయల్స్ జరిగి యూఎస్ఏ నుంచి ఎఫ్డియే అప్రూవల్ కూడా పొందిందని తెలిపారు. ప్రతిరోజు ఓ క్యాండీ తినే వాళ్ళకి గ్యాస్ట్రిక్, బ్లోటింగ్ వంటి సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దిలీప్ భానుషాలి, పద్మశ్రీ గ్రహీత మంజుళ అనగాని, ఇండియన్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సతీశ్ కుమార్ రెడ్డి, భారత ఫిజిషియన్స్ అసోసియేషన్ ప్రెసిడెండ్ డా. జి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః దోమ మండలపరిధిలో ని కొండాయిపల్లి గ్రామనికి చెందిన బుడ్డ రామయ్య కి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో వారికి సిఎం రిలీఫ్ ఫండ్ 44000 వెయ్యిల రూపాయలు చెక్కును అందజేసినా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి. మైపాల్ రెడ్డి. భాస్కర్ రెడ్డి ఎల్ ఆంజనేయులు,వెంకటయ్య భీమ్మయ్య.యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్.రమేష్ గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 20)ః వికారాబాద్ జిల్లా కలెక్టర్ తో ప్రజాపాలనలో ని రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పై వీడియో కాన్ఫరెన్స్ కాల్ వీక్షిస్తున్న తహశీ ల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు, వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఎంపీ ఓ సోమలింగం, ఉపతాహశీల్దార్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఘనంగా ప్రారంభంఅయన సిటీ పోలీస్ కమీషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

### క్రీడా పోటీలను ప్రారంభించిన సైనా నెహ్వాల్– పి.కష్యప్–సి.వి.ఆనంద్‌లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ –2025ను భారత బ్యాట్‌మెంట్ క్రీడాకారులు సైనా నెహ్వాల్,పి. కష్యప్‌లు పాల్గొని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోకల్సి సోమవారం ఉదయం గోషామహల్ పోలీస్ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను అతిథులు సైనా నెహ్వాలపి. కష్యప్, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌లుకల్సి క్రీడా పోటీల జెండాను ఏగురవేయడమేగాక, ఆకాశంలోకి పావురాలను ఏగురవేసి,పోలీస్ క్రీడా జ్యోతి ప్రజ్వలనను గావించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఏర్పాటు చేసిన క్రీడలను,ఆటలనుకూడ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,నగర ట్రాపిక్ అదనపు సి.పి. పి. విశ్వప్రసాద్, సి,ఎ.ఆర్. హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి, ఇతర విభాగాల అధికారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ః ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష, బీఆర్‌ఎస్ యువనాయకులు విగ్నేష్‌గౌడ్ రూ.51వేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... హిందూ సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి గ్రామంలో ఆలయాలు నిర్మించుకోవాలన్నారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఆలయ అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం పూర్వజన్మసుకృతం అని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్తయ్యగౌడ్, రాములు, భీమయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి తదితరులున్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి

### సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 20) : వచ్చే నెల ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నేడు తుర్కయంజాల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఆశాలకు రూ.18వేలు వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందనలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. కావునా ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఆశల సమస్యల పరిష్కారం కోసం చర్చించాలని డిమాండ్ చేస్తూ నేడు తుర్కయంజాల్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రను చేపట్టామని, ఈ పాదయాత్రలో ఆశలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ గెజిట్ పునరాలోచించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ః చేవెళ్ల మున్సిపాలిటీ గెజిట్ భౌగోళికంగా లేనందున మున్సిపాలిటీ గెజిట్ విషయంపై పునరాలోచించాలని బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ ఎంపికలో కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయని, 5కిలోమీటర్ల దూరంలో ఉన్న రామన్నగూడ, ఊరెళ్ల గ్రామాలను మున్సిపాలిటీలో చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. చేవెళ్లకు అనుకుని ఉన్న కందవాడ, మల్గారెడ్డిగూడ, పామెన, పల్గుట్ట గ్రామాలను మున్సిపాలిటీలో నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో 12గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నట్లు చెప్పారని, ఇప్పుడున్న గెజిట్‌లో చేవెళ్ల, దామరిగిద్ద, ఇబ్రహీంపల్లి, రామన్నగూడ, దేవునిఎర్రవల్లి, కేసారం, మల్కాపూర్, ఊరెళ్ల గ్రామాలు మాత్రమే ఉన్నాయని, కందవాడ, మల్లారెడ్డిగూడ, పల్గుట్ట, పామెన గ్రామాలు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధి, మెరుగైన పాలన చెందాలంటే చుట్టుపక్క గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే విధంగా చూడాలని కోరారు. దూరంగా ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలో కలిపితే అభివృద్ధి వెనుకబడిపోతుందన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ విషయంలో జిల్లా కలెక్టర్, స్పందించి పునరాలోచించాలని కోరారు.

## నేటి నుండి సంక్షేమ పథకాలపై గ్రామసభలు

నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 20): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల వంటి పథకాల లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం నుండి ఈనెల 23వరకు నందిగామ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారు, ప్రజలంతా ఈ గ్రామసభలకు హాజరై లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలని కోరారు. ఈ మేరకు సోమవారం గ్రామసభల వివరాలను ఎంపిడిఓ ఒక ప్రకటనలో తెలిపారు.